ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -174 | పేజీలు - 8 | వెల ₹03/- | శుక్రవారం 2 అక్టోబర్ 2026

బీసీ రిజర్వేషన్లు జీవోల రద్దు



ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు

ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశం

మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ

వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం



అమరావతి అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది.

ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు **మిగతా 2లో...**

లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ



నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని

సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని

భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ**మిగతా 2లో...**

నెల రోజుల్లో డీఎస్సీ 2.0

: అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు



అమరావతి అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)

నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ **మిగతా 2లో...**

'సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు

: తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్

65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి

ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి

సర్ ప్రక్రియను పాడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ



2లో.

బీసీ రిజర్వేషన్లకు అడ్డుకుంది గొడ్డలి పార్టీయే

రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం: సీఎం చంద్రబాబు

గత ప్రభుత్వంపై రేపల్లె సభలో చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్‌పై పెడితే, తాము ఆక్సిజన్ అందించి కాపాడామన్న సీఎం

అమరావతిని ఎడారి, శ్మశానం అన్నారని.. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఫైర్

బీసీల రిజర్వేషన్లకు గత ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుపడిందని ఆరోపణ

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని స్పష్టం



బాపట్ల అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లెలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు **మిగతా 2లో...**



రాయలసీమ దశ మార్చేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్..

రూ.1 లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో మూడు దశల్లో ప్రాజెక్టు అమలు

నేడు మదనపల్లెలో నిర్మల, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా పనుల ప్రారంభం

భారత్‌లోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన



2లో.

రెండు డీఏలు మంజూరు

ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, డీఆర్ పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు

2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి ఆమోదం

డీఏల పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 2,500 కోట్ల అదనపు భారం

హైదరాబాద్ అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)

దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్లకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బకాయిలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు సమావేశమైన కేబినెట్ సానుకూల నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మీడియా ప్రతినిధులతో **మిగతా 2లో...**



నిజమైన హీరో

శరీరం నిండా కత్తిపోట్లు -శరీరం చిద్రమైనా డ్యూటీ మరిచిపోలేదు

అంటూ ట్రంప్ ప్రశంస -గర్వకారణమన్న ప్రధాని మోదీ

పైలట్ సాహసాన్ని కొనియాడిన నెతన్యాహు

మచ్చరు విజయవంతంగా శస్త్రచికిత్స ప్రాణాలకు ప్రమాదం లేదు



2లో.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

నిజమైన హీరో

న్యూఢిల్లీ,అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
విమానం వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తోంది. ఒక్కసారిగా కాక్‌పిట్‌లో ఊహించని ఉద్రిక్తత. సహచర పైలట్ దాడిలో తీవ్రంగా గాయపడిన కెప్టెన్. బయట 174 మంది ప్రయాణికులు. క్షణం ఆలస్యం జరిగినా పెను విషాదం తప్పకపోయేది. అలాంటి అత్యంత ప్రమాదకర పరిస్థితిలో గాయాలను లెక్కచేయకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు.
దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ 1073 విమానంలో సెప్టెంబర్ 30న ఈ ఘటన చోటుచేసుకుంది. విమానంలో 174 మంది ప్రయాణికులు ఉన్నారు. కాక్‌పిట్‌లో సహ పైలట్‌తో జరిగిన ఘర్షణలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. విమానాన్ని ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నం జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది.

గాయాల మధ్య కీలక నిర్ణయం
దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ కెప్టెన్ మచ్చర్ కాక్‌పిట్ తలుపును తెరవగలిగారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి చేరుకుని దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడానికి అవకాశం ఏర్పడింది. విమానంలో ఉన్న మరో ఇద్దరు ఫ్లైదుబాయ్ పైలట్లు అనంతరం విమానాన్ని సురక్షితంగా సౌదీ అరేబియాలోని టబుక్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు.
సౌదీ అరేబియాలోని ఆసుపత్రిలో మచ్చర్‌కు చికిత్స అందించారు. భారత దౌత్య అధికారులు ఆయన పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. తాజా నివేదికల ప్రకారం



ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు సమాచారం.

"స్మిత్ మచ్చర్ ఓ హీరో" ప్రధాని మోదీ
భారత ప్రధాని నరేంద్ర మోదీ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యాన్ని ప్రశంసిస్తూ ఆయనను "హీరో"గా అభివర్ణించారు.
తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటూ, గాయపడినప్పటికీ ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు మచ్చర్ చూపిన ధైర్యం, సంకల్పం అభినందనీయమని మోదీ పేర్కొన్నారు. ఆయన చర్యలు వందలాది ప్రాణాలను కాపాడటంలో కీలకంగా నిలిచాయని తెలిపారు.
మోదీ స్మిత్ మచ్చర్ భార్య, తల్లిదండ్రులతోనూ మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సహాయాలను అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.**"దేశం గర్విస్తోంది" రాష్ట్రపతి ముర్ము**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యాన్ని ప్రశంసించారు. తీవ్రంగా గాయపడినప్పటికీ ఇతరుల రక్షణ కోసం ఆయన చూపిన ధైర్యం, అద్భుతమైన సమయస్ఫూర్తి తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. స్మిత్ మచ్చర్‌పై దేశం గర్విస్తోందని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ట్రంప్ కూడా ప్రశంసలు
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ ఘటనపై స్పందిస్తూ కెప్టెన్ మచ్చర్‌ను "హీరో"గా అభివర్ణించినట్లు అంతర్జాతీయ మీడియా నివేదించింది. తీవ్ర గాయాల మధ్య ఆయన వ్యవహరించిన తీరును ట్రంప్ ప్రశంసించారు.

ప్రాణాల కంటే విధి గొప్పదన్న సందేశం
కాక్‌పిట్‌లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. సహ పైలట్‌పై విమానాన్ని ప్రమాదంలోకి నెట్టేందుకు ప్రయత్నించాడనే ఆరోపణలు ఉన్నాయి. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు, ఉద్దేశం దర్యాప్తు పూర్తయిన తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది.

అయితే అత్యవసర పరిస్థితిలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యం, సమయస్ఫూర్తి మాత్రం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గాయాల మధ్య కాక్‌పిట్ తలుపు తెరవడం ద్వారా ఇతరులకు లోపలికి ప్రవేశించే అవకాశం కల్పించడం, అనంతరం విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంలో సహకరించడం వంటి చర్యలను పలువురు నేతలు ప్రశంసించారు.
ఒక పైలట్ ధైర్యం.. 174 మంది ప్రయాణికులకు భరోసాగా మారింది.ఒక క్షణం సమయస్ఫూర్తి.. ఒక పెను విషాదాన్ని తప్పించింది.అందుకే ప్రపంచ నేతల ప్రశంసలు అందుకుంటున్న కెప్టెన్ స్మిత్ మచ్చర్ ఇప్పుడు భారత విమానయాన రంగంలో చర్చనీయాంశంగా నిలిచారు.

బీసీ రిజర్వేషన్లు జీవోల రద్దు

మొదటిపేజీ తరువాయి

కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది.అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది.మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

నెల రోజుల్లో డీఎస్సీ 2.0

మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.
పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు.
స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు.
యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి



ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్మృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు.
1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి.
సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

'సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు

హైదరాబాద్ అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వారిలో 20 శాతం మంది సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 92 లక్షల మందిలో 65 లక్షల మంది నోటీసులపై స్పందించినట్లు చెప్పారు.నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకు బీఎల్ఓలు వెళ్లి సంబంధిత పత్రాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉండవల్సిన అవసరం లేదని, ఒక్కరు ఉండి, మిగిలిన అందరి కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుందని అన్నారు. సర్ ప్రక్రియను మరోసారి పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

రెండు డీపీలు మంజూరు

మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను వారు ఈ సందర్భంగా వివరించారు. రెండు డీపీల వల్ల ప్రభుత్వంపై సుమారు రూ. 2,500 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగినట్లు మంత్రులు పేర్కొన్నారు. నిన్న ఒక్కరోజే 19,892 మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదైనట్లు వారు వెల్లడించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం నిన్నటితో వర్షాకాలం ముగిసిందని, ఈ ఏడాది సగటున 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఎల్ నినో ప్రభావంపై కేబినెట్ అత్యవసర నివేదికను సిద్ధం చేస్తోందని మంత్రులు వివరించారు.కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించినట్లు మంత్రులు వెల్లడించారు. వీటితో పాటు 'తెలంగాణ డిజిటల్ మీడియా అండ్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీ'కి కూడా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వారు పేర్కొన్నారు.రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి క్యాబినెట్ విజ్ఞప్తి చేసింది.ఎల్‌నినో పరిస్థితులతో గణనీయంగా పెరిగిన విద్యుత్తు వినియోగంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 15వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19 వేల 892 మెగావాట్ల డిమాండ్ కు చేరింది.ఈ నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7 వేల 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది.

రాయలసీమ దశ మార్చేలా

గ్లోబల్ హార్టికల్చర్ హబ్..

అమరావతి అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
రాయలసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని దేశానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ఏర్పాటుకు అంకురార్పణ చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టు పనులను లాంఛనంగా ప్రారంభించారు.సుమారు రూ. 1 లక్ష కోట్ల భారీ వ్యయంతో మూడు దశల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,352 కోట్లు భరించనుండగా, ప్రైవేటు రంగం నుంచి రూ. 60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాయలసీమ, ప్రకాశం ప్రాంతాల్లోని 10 జిల్లాలకు చెందిన 303 మండలాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు.
'విత్తనం నుంచి ఎగుమతి వరకు' (సీడ్ టు షిప్‌మెంట్) అనే సమగ్ర విధానంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా ప్రస్తుతం 8.41 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన సాగును మరో 6 లక్షల హెక్టార్లకు విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వార్షిక ఉత్పత్తిని 222 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 435 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం ద్వారా సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది.
ఈ ప్రాజెక్టులో భాగంగా సాగునీటి వనరులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారుల అనుసంధానం, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది. మామిడి, అరటి, దానిమ్మ, టమాటాతో పాటు డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి విభిన్న తరహా పంటల సాగును కూడా ప్రోత్సహించనున్నారు.

దేశంలోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్
ఈ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలోనే దేశంలోనే మొట్టమొదటి 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. పారిశ్రామిక రంగంలో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్' (ఐఎస్‌బీ) తరహాలోనే, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ఈ సంస్థ కార్యకలాపాలు సాగించనుంది. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మార్కెట్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగించి ఈ సంస్థ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తుంది. తద్వారా 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో 'ఫ్రూట్ బౌల్'గా కూడా నిలపాలన్నది ప్రభుత్వ దృఢ సంకల్పంగా స్పష్టమవుతోంది.

బీసీ రిజర్వేషన్లకు అడ్డుకుంది గొడ్డలి పార్టీయే

మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, గత 'గొడ్డలి పార్టీ' ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. "దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. మేము మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తే, వాళ్లే కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డారు. బీసీలపై ద్వేషంతోనే ఈ కుట్ర చేస్తున్నారు. అయినా మేం వెనకడుగు వేయం. రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని ఆయన స్పష్టం చేశారు.
గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "అప్పులు దొరక్కపోతే రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టారు. కనీసం మద్యపాన నిషేధం హామీని నిలబెట్టుకోకుండా, భవిష్యత్తులో 25 ఏళ్లపాటు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన దారుణమైన పరిస్థితిని సృష్టించారు. మేం అధికారంలోకి వచ్చాక ఆ అప్పుల వడ్డీ రేట్లను తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి అంటే సెక్రటేరియట్‌లో కూర్చోవడం కాదని, సామాన్యుడిలా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలు తీర్చడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు.

అమరావతి జోలికెళితే మసైపోతారు!
రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టులను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాశనం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకుంటే, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ నాటకాలకు తెరలేపారు. అమరావతిని ఎడారి, శ్మశానం అంటూ సర్వనాశనం చేశారు. కానీ రైతుల త్యాగాలు, ముక్కోటి దేవతల ఆశీస్సులతో అమరావతి నిలబడింది. ఇకపై అమరావతిని ఒక్క ఇంచు కూడా ఎవరూ కదిలించలేరు. ఆ ప్రయత్నం చేస్తే మసి అయిపోతారు" అని తీవ్రంగా హెచ్చరించారు.
అదేవిధంగా, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో ముంచేశారని, తాము మళ్లీ దాన్ని బాగుచేసి వచ్చే ఏడాది మార్చి నాటికి ఫేజ్-1 పూర్తి చేసి కృష్ణా నదికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో నిర్మాణాత్మక పోటీతత్వం ఉండాలి గానీ, గత ప్రభుత్వంలో కుట్రతత్వం మాత్రమే ఉందని చంద్రబాబు విమర్శించారు. "మేం పరిశ్రమలు తెస్తే, వాళ్లు పారిశ్రామికవేత్తలను తరిమికొట్టారు. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. వ్యాన్‌పిక్ వంటి ప్రాజెక్టులను అవినీతితో నాశనం చేసి, ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇప్పుడు సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నారు. మేం రోడ్లు వేస్తే వాళ్లు గుంతలు తవ్వారు. పట్టాదారు పాసుపుస్తకాలపై, సర్వే రాళ్లపై కూడా వాళ్ల బొమ్మలు వేసుకొని రూ.800 కోట్లు దుర్వినియోగం చేశారు" అని ఆరోపించారు. వీటన్నింటినీ సరిచేసి, భూ సమస్యలకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

పాలనలో మార్పులు, అభివృద్ధి మంత్రం
తాము కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచే ప్రభుత్వం కాదని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి కుటుంబాలు, బంగారు కుటుంబాల పేరిట ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' అనే మూడు సూత్రాలతో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో సాధిస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

మోదీ, పవన్‌తో కలిసే హామీ ఇచ్చాం!
2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రజల వద్దకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుచేశారు. ఆ నమ్మకంతోనే ప్రజలు కూటమికి 54% ఓట్లు, 94% సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తాము బాధ్యతగా స్వీకరించామని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ ప్రజలకు సేవకులే తప్ప పెత్తందారులు కాదని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి, తన సమర్థతతో దేశ ప్రధాని స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ నిలిచారని పేర్కొన్నారు.
నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎన్నో విజయాలు సాధిస్తోందని, ఆ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2024లో లభించిన చారిత్రక తీర్పు వెనుక ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో ఉన్న మైత్రి కీలక పాత్ర పోషించిందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

అత్యవసర వేళ రక్తదానం

కసాపురం జిలకర తిక్కస్వామి మానవత్వం

గుంతకల్ అక్టోబరు 1: (రిపబ్లిక్ న్యూస్)



అత్యవసర సమయంలో రక్తదానం చేసి కసాపురం గ్రామానికి చెందిన జిలకర తిక్కస్వామి మానవత్వాన్ని చాటుకున్నారు. పోలికి గ్రామానికి చెందిన 70 ఏళ్ల లక్ష్మమ్మ రెండు రోజుల క్రితం ఇంటి వద్ద కాలుజారి కిందపడిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన గుంతకల్లు లైఫ్‌లైన్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సలో భాగంగా రక్తం అవసరమైంది.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అత్యవసరంగా రక్తం కోసం సంప్రదించగా, జిలకర తిక్కస్వామి వెంటనే స్పందించారు. మార్కెట్ సమీపంలోని గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్‌కు వెళ్లి ఏబీ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. అనంతరం బ్లడ్ సెంటర్ నిర్వాహకులు అవసరమైన రక్తాన్ని లక్ష్మమ్మకు అందించారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన జిలకర తిక్కస్వామిని పలువురు అభినందించారు.

పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

గుత్తి అక్టోబర్ 01(రిపబ్లిక్ న్యూస్)



బేతపల్లి గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తిపామిడి మండలాల ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు కాయపాటి సురేంద్రయాదవ్ (సూరి యాదవ్) మాట్లాడుతూ.. పింఛన్లు అందజేసి లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడటం సంతోషంగా ఉందన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో బేతపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ చిన్న రంగప్ప, ఊటకల్లు చాకలి మహేష్, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

గుత్తి మున్సిపల్ చైర్మన్ రేసులో రాయల్ నాగరాజు

అవకాశం ఇస్తే గెలుపు కోసం శ్రమిస్తా.. గుత్తి అభివృద్ధికి కృషి చేస్తా





గుత్తి అక్టోబర్ 01(రిపబ్లిక్ న్యూస్)

రాబోయే గుత్తి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కుప్పల రాయల్ నాగరాజు కోరారు. పార్టీ అధిష్ఠానం, నాయకులు, కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో అవకాశం లభిస్తే ఎన్నికల్లో విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తిపామిడి నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేసి నాయకత్వానికి విజయాన్ని బహుమతిగా అందిస్తానని పేర్కొన్నారు.
గత కొంతకాలంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని రాయల్ నాగరాజు తెలిపారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నానన్నారు. అవకాశం లభిస్తే మున్సిపాలిటీలో మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు.

అరకును గ్లోబల్ కాఫీ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతాం: సీఎం చంద్రబాబు

ప్రపంచ కాఫీ పటంలో ఏపీకి సరైన స్థానం కల్పిస్తామన్న చంద్రబాబు

గిరిజనుల శ్రమ, తూర్పు కనుమల సౌరభం అరకు కాఫీ అన్న పవన్ కల్యాణ్

అరకు కాఫీని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని గుర్తు చేసిన పవన్

అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నేతలు



అరకును ప్రపంచ స్థాయి కాఫీ కేంద్రంగా (ప్రీమియర్ గ్లోబల్ కాఫీ డెస్టినేషన్) తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రియాశీలకంగా పెట్టుబడులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంతర్జాతీయ కాఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఉదయం ఒక కప్పు కాఫీ తాగనిదే కోట్లాది మందికి రోజు ప్రారంభం కాదని, తన దినచర్య కూడా అరకు కాఫీతోనే మొదలవుతుందని చంద్రబాబు 'ఎక్స్' వేదికగా తెలిపారు. "అరకు.. ఆంధ్రప్రదేశ్ ఘనమైన వారసత్వ సంపదకు ప్రతీక. మన రాష్ట్రంలోని కొండ ప్రాంతాల నుంచి ప్రపంచవ్యాప్తంగా కాఫీ కప్పుల వరకు అరకు కాఫీ సాగించిన అద్భుత ప్రయాణాన్ని ఈ అంతర్జాతీయ కాఫీ దినోత్సవం రోజున జరుపుకుందాం" అని ఆయన పేర్కొన్నారు. స్థానిక రైతులను ప్రోత్సహిస్తూ, ప్రపంచ కాఫీ పటంలో ఆంధ్రప్రదేశ్‌కు సరైన స్థానం కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు వివరించారు.
ఇదే సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా అంతర్జాతీయ కాఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అరకు కాఫీ విశిష్టతను వివరిస్తూ, "ప్రతి కప్పు అరకు కాఫీలో తూర్పు కనుమల సౌరభం, అక్కడి నేల సారం, మన గిరిజన రైతుల కఠోర శ్రమ ఇమిడి ఉన్నాయి" అని అన్నారు. అరకు కాఫీ కేవలం రుచి, సువాసనలకు మాత్రమే పరిమితం కాదని, అది మన అడవులు, గిరిజన సంఘాలు, వారి సంప్రదాయ జ్ఞానం మధ్య ఉన్న బంధానికి ప్రతీక అని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న ఈ స్థానిక ఉత్పత్తి, అరకు లోయల నుంచి ఢిల్లీలోని పార్లమెంట్ వరకు ప్రయాణించిందని, అక్కడ ప్రత్యేక స్టాళ్ల ద్వారా ప్రదర్శించబడిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా అరకు కాఫీని, దాని సాగుతో ముడిపడి ఉన్న గిరిజన కుటుంబాల కృషిని పలుమార్లు ప్రశంసించారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
"ఒక కప్పు అరకు కాఫీ అంటే మన నేల రుచి, మన ప్రజల కథ, మన తూర్పు కనుమల సువాసన" అని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. మొత్తంగా, అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నాయకత్వం అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావాలనే తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించింది.



నగరడోన గ్రామంలో 35% రాయితీతో పప్పు సెనగ విత్తనాలు పంపిణీ

చిప్పగిరి, అక్టోబర్, 1,(రిపబ్లిక్ న్యూస్) చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో గురువారం 35% రాతితో పప్పు శెనగ విత్తనాలు పంపిణీ వ్యవసాయ అధికారి వి ఏ సాయికృష్ణ ప్రారంభించారు, వి ఏ మాట్లాడుతూ నగరడోన గ్రామానికి నూరు క్వింటాలు వచ్చాయని, ఇంకా నూరు క్వింటాలు వస్తాయని క్వింటా విత్తనాలు అసలు ధర 9000 కాగ, ప్రభుత్వం 3150 రాయితీతో ఇస్తారని ,రైతులు 5850 చెల్లించి పొందవచ్చని తెలిపారు, ఒక ఎకరానికి 20 కేజీల బస్తాలు రెండు వస్తాయని ,నగరడోన పరిధిలో రైతు సేవా కేంద్రం సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు రంగయ్య, రాజు, గొల్ల రామకృష్ణ, కురువ కోటి, హోసూర్ గొల్ల హనుమంతు, అడ్లీకి దివాకర్, గొల్ల కోటి, ఓసాలీ రఘునాథ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిప్పగిరి మండలం లో పప్పు సెనగ విత్తనాలు పంపిణీ



చిప్పగిరి, అక్టోబర్, 1,(రిపబ్లిక్ న్యూస్) చిప్పగిరి మండలం లో రబీ సీజన్ గాను 35% రాయతీపై పప్పు శెనగ విత్తనాలు పంపిణీ మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్, ఏ డి ఏ చెంగల్ రాయుడు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు, అగ్రికల్చర్ ఏవో మాట్లాడుతూ మండలానికి 2500 కింటాలు వస్తాయని కింటాల ధర 9000 కాగా, ప్రభుత్వం 3150 రాయితీ ఇస్తుందని, రైతులు 5850 చెల్లించి పొందవచ్చని ఒక ఎకరం భూమి కి 20 కేజీల బస్తాలు రెండు వస్తాయని తెలిపారు, రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, క్లస్టర్ ప్రభాకర్, మీసాల రామాంజనేయులు, బిజెపి ఆరుసార్ల గోపాల్, జనసేన శివ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.


టేబుల్ టెన్నిస్‌లో చియ్యేడు విద్యార్థి సత్తా

జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం

రాష్ట్ర పోటీలకు టి.అలియాజ్ ఎంపిక

ఈ నెల 9 నుంచి ఆకివీడులో రాష్ట్రస్థాయి పోటీలు

అనంతపురం క్రీడలు,అక్టోబర్ 01, (రిపబ్లిక్ న్యూస్):



టేబుల్ టెన్నిస్‌లో చియ్యేడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సత్తా చాటాడు. స్కూల్ గేమ్స్ సెలక్షన్‌లో భాగంగా అనంతపురం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి టి.అలియాజ్ అండర్19 విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

అలియాజ్ వరుస మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీ ఉత్కంఠభరితమైన పోరు సాగింది. అండర్19 బాలుర విభాగంలో 30 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా.. అలియాజ్ వరుస మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శనతో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. దీంతో చియ్యేడు పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం అతడికి లభించింది.ఈ విభాగంలో చైతన్య జూనియర్ కళాశాల, అనంతపురానికి చెందిన గౌతమ్ చరణ్‌రెడ్డి ప్రథమ స్థానంలో నిలవగా.. అలియాజ్ ద్వితీయ స్థానాన్ని సాధించాడు. మూడో స్థానంలో పామిడి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన మోహన్‌కృష్ణ, నాలుగో స్థానంలో ధర్మవరం జీహెచ్ఎస్‌కు చెందిన రాయుడు, ఐదో స్థానంలో పామిడి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన జూన్ నాయక్ నిలిచారు. విశాల్‌ను స్టాండ్‌బైగా ఎంపిక చేశారు. బాలికల విభాగంలో సుభహన, ఆర్.హాసిని, త్రిలోక్ష అనంతపురం నుంచి ఎంపిక కాగా.. ధర్మవరం జీవన్‌జ్యోతి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌కు చెందిన అక్షిత, ఐశ్వర్య తదుపరి స్థానాల్లో నిలిచారు. షాబియాను స్టాండ్‌బైగా ఎంపిక చేశారు.

ఎంపిక కావడంపై పీడీ,హెచ్ఎం హర్షం వ్యక్తం

జిల్లా స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు ఇక రాష్ట్రస్థాయి వేదికపై తమ ప్రతిభను చాటనున్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రస్థాయిలోనూ అలియాజ్ రాణించి చియ్యేడు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆకాంక్షించారు. అలియాజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల పీడీ వేణుగోపాల్, హెచ్ఎం విశ్వనాథ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి క్రీడా ప్రతిభను అభినందిస్తూ అభినందనలు తెలిపారు.

పుట్టపర్తికి పారిశ్రామిక కళ

మారనున్న నియోజకవర్గ రూపురేఖలు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

25 వేల మందికి ఉపాధి అవకాశాలు

శ్రీ సత్యసాయి, నల్లమాడ అక్టోబర్ 01, (రిపబ్లిక్ న్యూస్)



భారీ పరిశ్రమలు, పెట్టుబడులతో పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు సమూలంగా మారనున్నాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నల్లమాడ మండలంలో గురువారం నిర్వహించిన "పేదల సేవలో కూటమి ప్రభుత్వం 2.0" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి ప్రాంతంలో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఐదో తరం యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు అవకాశం లభించిందని తెలిపారు. ఆమదగూరులో రిలయన్స్ సహకారంతో సుమారు రూ.51 వేల కోట్లతో భారీ సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కానుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల రాకతో యువతకు స్థానికంగానే ఉపాధి లభించడంతో పాటు వ్యాపార, వాణిజ్య రంగాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు.
సత్యసాయి జిల్లాకు కియా కార్ల పరిశ్రమతో పాటు పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు రావడం గొప్ప అవకాశమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి సుమారు రూ.1.50 లక్షల వరకు లబ్ధి చేకూరుతోందని వారు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమంతో పాటు ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై అప్పుల భారం పెరిగిందని వారు విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.సత్యసాయి జిల్లాలో త్వరలో ఇంటింటికీ భూ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. భూ సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించేందుకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శకత్వం అందిస్తున్న మార్గదర్శులను ఎమ్మెల్యే, కలెక్టర్, మాజీ మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

పాములపాడు అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్:-



నందికొట్కూరు నియోజకవర్గంలోని, పాములపాడు మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య పంపిణీ చేయడం జరిగింది.
ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో తోడ్పాటునందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.
అనంతరం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, వేంపెంట సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడు, తదితర నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా బానకచర్ల గ్రామ సంకటి రత్నమయ్య-30,000/-రూపాయల, ఇస్కాల గ్రామానికి చెందిన కురువ చంద్రకళ41,112/- రూపాయల, మొల్ల భాష (మరణానంతరం)మొల్ల మైమున్ 45,834/-రూపాయల,
వేంపెంట గ్రామానికి చెందిన పింజరి కాశమ్మ-42,595/- రూపాయల, సిండే రంగరాజు నరేంద్ర కు 42,276/- రూపాయల, ఎర్రగూడూరు గ్రామ జి.రుషికేశ్ కు 8,43,920/-రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజు, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, ఎస్సై పి.తిరుపాలు, వివిజి రాంజీ ఏపీఓ బి.జయంతి, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండ్ తిరుపాలు, పిఓపిఓఆర్డి సులోచన, రెవెన్యూ ఇన్ ఇన్స్పెక్టర్ డి.భాజాబీ, గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి, అగ్రికల్చర్ ఏవో ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ- ఎస్.సువర్చల, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.లలిత ప్రభావతమ్మ, పిఆర్ జెఈ- రాఘవేంద్రప్రసాద్, కరెంటు ఏఈ రఫీ, కానిస్టేబుల్ షేక్షావలి, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మండల నాయకులు చెల్లె.హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, డీవీఎంసీ మెంబర్ లింగాల నాగరాజు, ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ రవీంద్ర, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి

లేనిపక్షంలో ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం -వైసిపి నాయకుల హెచ్చరిక -బాధితులను పరామర్శించిన వైసిపి నాయకులు







అనంతపురం క్రైమ్, అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్)

నార్పల మండలంలోని వెంకటాపురం గ్రామంలో వైయస్సార్సీపి ఎస్సి సెల్ కార్యదర్శి అయినటువంటి కాటిమయ్య అతని భార్యపై అదే గ్రామానికి చెందిన జొన్న రామయ్య అతని తమ్ముడు రాజగోపాల్ వారి 20 మంది అనుచరుల దాడిలో గాయాలపాలయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిని గురువారం వైయస్సార్సీపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెన్నోబులేసు అతని అనుచర బృందం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాటిమయ్య, అతను భార్యను పరామర్శించారు. అధైర్య పడకండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదే దాడిలో గాయపడిన ఓ వ్యక్తి భయభ్రాంతులకు గురై బండారు గోపాల్ , బండారు చంద్రతో కలిసి తమను చంపుతామని బెదిరిస్తున్నారని మీడియా ముందు తన బాధను వెళ్లబుచ్చుకున్నారు. వారి నుంచి తమకు ప్రాణం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

వివస్త్రను చేసి కొడతా ఉంటే కంప్లైంట్ తీసుకోలేదు

ఈ సందర్భంగా వైయస్సార్సీపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెన్నోబులేసు మీడియాతో మాట్లాడారు స్కూల్లో కాటమయ్య భార్య వైస్ చైర్మన్ గా ఎన్నికైన వేళ ఇది జీర్ణించుకోలేక ఉద్దేశపూర్వకంగా కక్షగట్టి మీరు మాపై పోటీకి వస్తారా అని కాటిమయ్య భార్యను విచక్షణారహితంగా రమేష్ అనే వ్యక్తి ఒక మహిళ అని చూడకుండాఆమె ఒంటిమీద ఉన్న బట్టలను లాగి అసభ్య పదజాలంతో మాట్లాడుతూ అసభ్యకరంగా తాకుతూ సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేస్తావుంటే ప్రభుత్వం కళ్ళుండి గుడ్డిదైందని ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెన్నోబులేసు ఆవేదన వ్యక్తం చేశారు.శింగనమల నియోజకవర్గంలో ఒక మహిళ ప్రజా ప్రతినిధి అయ్యుండి కూడా సాటి మహిళను వివస్త్రను చేసి కొడతా ఉంటే ఇప్పటికైనా వారిపై పోలీసులు కంప్లైంట్ తీసుకోలేదని ఇంత దారుణంగా పరిపాలన సాగుతుందని మండిపడ్డారు.

అనుచరులు కలిసి దాడి చేస్తే.. సీఐ ఎక్కడున్నారు

ప్రజాస్వామ్యపద్ధంగా రాజకీయాలు చేయాలని, అలా చేస్తేనే ప్రజలు పట్టం కడతారని ఇతవు పలికారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్యబద్ధంగా విధులు నిర్వహించాలని, హింసించి , దాడులను దౌర్జన్యాలను ప్రోత్సహించడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం అరాచక శక్తులకు కొమ్ముకాస్తుందని, అమాయక ప్రజలపై దాడి చేసే సంస్కృతి మంచిది కాదన్నారు. ఎవరైతే వరికూటి కాటిమయ్య పై అతని భార్యను వివస్త్రను చేసి దాడి చేసిన జొన్న రామయ్య అతని అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు అలా చేయని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ శుక్రవారం జిల్లా ఎస్పీ జగదీష్ ను కలవనున్నమన్నారు. మహిళ అని చూడకుండా జొన్న రామయ్య అతని అనుచరులు కలిసి దాడి చేస్తే బుక్కరాయసముద్రం సీఐ ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఏ విధంగా మీరు ఊర్లోకి వస్తారో ..మిమ్మల్ని చంపుతామంటూ ఈరోజు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కాటిమయ్య తల్లిని, చెల్లిని జొన్న రామయ్య బెదిరిస్తున్నారని ఇది పోలీసులకు కనపడటం లేదా అని హెచ్చరించారు.

సభ్య సమాజం తలదించుకునేలా మహిళపై దాడి

మహిళా నాయకురాలు మాట్లాడుతూ వెంకటాపురం గ్రామంలో నడిబజారులో ఒక మహిళను చూడకుండా విచక్షణారహితంగా, సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. మహిళా ప్రజాప్రతినిధులుగా వ్యవహరిస్తున్న నియోజకవర్గాల్లో కూడా మహిళలకు రక్షణ లేదంటే సభ్య సమాజం ఎటువెళుతుందని ఆందోళన వెల్లబుచ్చారు. పోలీసులు విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల కోసం పోలీస్ స్టేషన్లు ఉన్నప్పటికీ కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసులు కేవలం కూటమి ప్రభుత్వానికి, కూటమి అరాచక శక్తులకు కొమ్ముకోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇద్దరు కలిసి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు

వరకూటి కాటిమయ్య అతని భార్య ఇద్దరు కలిసి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారని ఇది కేవలం కక్షగట్టి దాడి చేశారని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. దాడిలో గాయపడిన వారు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే జొన్న రామయ్య అక్కడికి వచ్చి మిమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నారని, కనీసం రక్షణ లేకుండా పోతుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దాదాపు 27 మంది దళితులను పొట్టన పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్ మృతి మరువకముందే మరోసారి దళితులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని, గత కొద్ది రోజుల క్రితం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో దళిత మహిళ ను టిడిపి ముఖ్య నేతలు అత్యాచారం చేయడానికి ప్రయత్నించారని, ఇలా ఉమ్మడి జిల్లాలో అనేక సంఘటనలు జరుగుతున్నాయని తమకు ఏమీ పట్టనట్టు ఉన్న హోమ్ మినిస్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్యే కు.. కులం అనే అభిమానం లేదా దళితుల పై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ఆగ్రహించారు. ఇంతటితో వదిలిపెట్టి ప్రసక్తి లేదని జిల్లా ఎస్పీని కలిసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ చేయనున్నట్లు చెప్పారు.

గ్రామాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఏ.నారాయణపురంలో సీసీ రోడ్డుకు భూమిపూజ

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి కార్యక్రమం





అనంతపురం సంక్షేమం,అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఏ.నారాయణపురం పంచాయతీలో పల్లె పండుగ3.0లో భాగంగా రాయల్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.అనంతరం ఏఎస్ఆర్ నగర్‌లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు.

రూ.40 వేల కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు

ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. 20 ఏళ్లుగా పరిష్కారం కాని రహదారి సమస్యలకు కూడా ఇప్పుడు పరిష్కారం లభిస్తోందన్నారు. రెండేళ్లలో రూ.1,300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.

"రైజింగ్ రాయలసీమ" ద్వారా భారీగా పెట్టుబడులు తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మదనపల్లిలో రూ.40 వేల కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడులను పీపీపీ విధానంలో తీసుకొచ్చేందుకు చర్యలు జరుగుతున్నాయన్నారు. హంద్రీనీవా కాలువను విస్తరించి అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అమృత్ పథకం కింద రూ.107 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు దగ్గుపాటి వెల్లడించారు. తాము చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజల మద్దతు ఉందని, రానున్న ఎన్నికల్లో 62 డివిజన్లతో పాటు నాలుగు పంచాయతీల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

డ్రైనేజీలు, తాగునీటి వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో పెద్దఎత్తున రహదారి పనులు చేపడుతున్నామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు సమీకరిస్తున్నారని ఎంపీ తెలిపారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు అరటి పంటకు దెబ్బ

రూ.30 లక్షల పంట నష్టం జరిగినట్లు అంచనా -పంటను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ




శింగనమల/నార్పల,అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్)

అకాల వర్షాలు, బలమైన గాలులకు అరటి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు. నార్పల మండలం గడ్డం నాగేపల్లిలో దెబ్బతిన్న పంటను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. హార్టికల్చర్ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం ఏడుగురు రైతులకు చెందిన 30 ఎకరాల అరటి తోటల్లో 20 ఎకరాల మేర పంట దెబ్బతింది. సుమారు రూ.30 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు.తోటల్లో ఉన్న సుమారు 35 వేల అరటి మొక్కల్లో 25 వేల వరకు వర్షాలు, గాలులకు దెబ్బతిన్నట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో నష్టం జరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాన్ని పూర్తిస్థాయిలో నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.పంట నష్టంపై కలెక్టర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి అర్హత మేరకు పరిహారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని, నష్టపోయిన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుడు వెంకట నరసానాయుడు, మండల కన్వీనర్ తలారి కుల్లాయప్ప, సింగిల్‌విండో అధ్యక్షుడు మహేష్‌నాయుడు, తహసీల్దార్, ఎంపీడీవో, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రూ.29.30 లక్షల విలువైన హై రెజల్యూషన్ ఎసోఫాగియల్ మానోమెట్రీ పరికరం ప్రారంభం

కర్నూలు జీజీహెచ్‌లో కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు

ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి టీజీ భరత్ గుప్త





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.29.30 లక్షల విలువైన హై రెజల్యూషన్ ఎసోఫాగియల్ మానోమెట్రీ పరికరాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్త ప్రారంభించారు. జీజీహెచ్‌లోని గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో ఈ పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయలసీమతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ తరహా పరికరం అందుబాటులో లేకపోవడంతో కర్నూలు జీజీహెచ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా అన్నవాహికకు సంబంధించిన వివిధ సమస్యలను అత్యంత సూక్ష్మంగా గుర్తించి, సరైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ పరీక్షకు సుమారు రూ.10 వేల వరకు, హైదరాబాద్‌లో చేయించుకుంటే సుమారు రూ.40 వేల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. కర్నూలు జీజీహెచ్‌లో ఈ సేవను ఉచితంగా అందిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నిపుణులైన వైద్యులు, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి అన్నారు. ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి వైద్య సంస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అవసరమైన అన్ని వసతులను దశలవారీగా సమకూరుస్తున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

జీజీహెచ్‌లోని పలు భవనాలు సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించినవని, గతంలో వర్షపు నీరు కారడంతో ఆసుపత్రిలోని విలువైన వైద్య పరికరాలు దెబ్బతినే పరిస్థితి ఉండేదని మంత్రి తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.2.50 కోట్లను కేటాయించి భవనాలకు మరమ్మతులు చేయించినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు.

రోగులకు ఎంతో ఉపయోగకరం

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలపై మంత్రి టీజీ భరత్ గుప్త ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి భవనాలు వర్షాలకు కారుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, సుమారు రూ.2.50 కోట్లతో మరమ్మతులు చేయించారని చెప్పారు. దీంతో ఆసుపత్రి అభివృద్ధి నిధులు ఇతర అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు.

ఎండోక్రైనాలజీ హెచ్ఓడీ డాక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో లేని ఈ అత్యాధునిక పరికరాన్ని కర్నూలు జీజీహెచ్‌లో ఏర్పాటు చేయడం ద్వారా రోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఎండోస్కోపీ, కొలనోస్కోపీ ద్వారా గుర్తించే కొన్ని సమస్యలను ఈ పరికరంతో మరింత సూక్ష్మంగా పరిశీలించి, రోగి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, గ్యాస్ట్రో ఎంటరాలజీ హెచ్ఓడీ డాక్టర్ మోహన్ రెడ్డి, విశ్రాంత వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బీసీలకు రిజర్వేషన్ల పేరుతో మోసం

బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్

34 శాతం కోటా జీవోలను హైకోర్టు కొట్టివేసింది

చట్టం చేయకుండా జీవోలతో ప్రభుత్వం కాలయాపన



అనంతపురం సంక్షేమం,అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై వైఎస్సార్‌సీపీ విమర్శలు గుప్పించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించకుండా ప్రభుత్వం జీవోలు జారీ చేసిందని ఆ పార్టీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ ఆరోపించారు. 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడం ద్వారా ప్రభుత్వ వైఖరి బయటపడిందని ఆయన పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం ప్రకటించింది. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచే చర్యగా ప్రభుత్వం దీనిని పేర్కొంది.అయితే, ఈ రిజర్వేషన్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించకుండా కేవలం జీవోలతోనే ప్రభుత్వం ముందుకు వెళ్లిందని రమేష్‌గౌడ్ విమర్శించారు. హైకోర్టు ఈ నిర్ణయాన్ని కొట్టివేస్తుందని ముందే తెలిసినా ప్రభుత్వం బీసీలను నమ్మించి రాజకీయ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తాయనే భయంతోనే బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం రాజకీయ నాటకానికి తెరతీసిందని ఆయన విమర్శించారు. బీసీలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే న్యాయపరమైన అడ్డంకులు లేకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు.సుప్రీంకోర్టు నిర్దేశించిన నిబంధనలను పాటించకుండా రిజర్వేషన్లు అమలు చేయడం వల్లే న్యాయస్థానంలో నిర్ణయం నిలబడలేదని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రభుత్వం స్పష్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.

వైరల్ ఆడియోపై నిష్పక్షపాత విచారణ జరిపించాలి

డీఎస్పీ రామాంజినేయ నాయక్‌పై వచ్చిన ఆరోపణలపై ఫోరెన్సిక్ పరీక్ష చేయాలి

సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి. రంగయ్య డిమాండ్



ఎమ్మిగనూరు, అక్టోబర్ 1 ప్రజా రిపబ్లిక్ న్యూస్ : సంద్యాల జిల్లా ఆత్మకూరు డీఎస్పీ రామాంజినేయ నాయక్‌కు సంబంధించినదిగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఆడియోపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి. రంగయ్య డిమాండ్ చేశారు.వైరల్ అవుతున్న ఆడియోలో ఓ వ్యక్తితో అసభ్య పదజాలంతో మాట్లాడినట్లు, బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ ఆడియో నిజమైనదా, అందులోని స్వరం సంబంధిత అధికారిదేనా అనే అంశాలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉందన్నారు.కొత్తపల్లి మండలానికి చెందిన సగినాల సురేష్ తనకు ప్రాణహాని ఉందంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఉందని రంగయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో ఆడియోను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు.

విచారణ నిష్పక్షపాతంగా జరిగేలా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని విచారణ పూర్తయ్యే వరకు విధులకు దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఆడియోలోని అంశాలు నిజమని విచారణలో తేలితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.బాధితుడిగా పేర్కొంటున్న సగినాల సురేష్‌కు తగిన రక్షణ కల్పించాలని, స్వతంత్ర ఉన్నతాధికారితో విచారణ జరిపించాలని రంగయ్య కోరారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి, డీజీపీ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

7, 8వ వార్డుల్లో లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాల అందజేత



ఎమ్మిగనూరు, అక్టోబర్ 1 ప్రజా రిపబ్లిక్ న్యూస్): ఎమ్మిగనూరు పట్టణంలోని 7, 8వ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 8వ వార్డు యూనిట్ ఇన్‌చార్జి కదిరికోట షాలేము రాజు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందుతున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.కార్యక్రమంలో ఆయా వార్డుల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

19 వ అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ ఉత్సవాలు

హాజరైన ఆళ్లగడ్డ బి జె పి అధ్యక్షులు బోరెడ్డి లక్ష్మి రెడ్డి





ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణం లోని 19వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవాలు ఘనంగా నిత్వహించారు అంగన్వాడీ వర్కర్ జి. సుశీలమ్మ ఆధ్వర్యంలో ఐ సి డి యస్ సూపర్ వైజర్ దస్తగిరమ్మ పర్యవేక్షణ లో ఘనంగా నిర్వహించారు కేంద్రంలోని గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులకు సూపర్ వైజర్ దస్తగిరమ్మ పోషకాహారం గురించి, మాతృ సంరక్షణ, టీకాలు, శిశు అభివృద్ధి, మహిళా సాధికారత, స్వచ్ఛత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆళ్లగడ్డ తాలూకా బి జె పి. అధ్యక్షులు బోరెడ్డి లక్ష్మి రెడ్డి హాజరై సూపర్ వైజర్ దస్తగిరమ్మ ను, అంగన్వాడీ వర్కర్ సుశీలమ్మను, ఆయా సుజాత ను ఆశా వర్కర్ ఆదిలక్ష్మి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోరెడ్డి లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకొని సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వ తేదీ వరకు అంగన్వాడీ ఉత్సవాలు జరుపుతున్నామని అందులో భాగంగా ఈ రోజు ఈ అంగన్వాడీ కేంద్రం లో జరిగే అంగన్వాడీ ఉత్సవాలకు హాజరైనామని తెలిపారు.

ఆళ్లగడ్డలో ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం!

ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్

కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తోందని ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి ఏకంగా 21 కోట్ల రూపాయల నిధులుమంజూరు చేశిందని కొత్తగా 6 వేలకు పైగా పింఛన్లకు దరఖాస్తులు వచ్చాయని అలాగే 376 కొత్త ఇల్లు మంజూరు అయ్యాయాని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.ఆళ్లగడ్డ పట్టణంలోని ఏసునాథపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఒకటో తేదీ వచ్చిందంటే ప్రభుత్వ అధికారులే ప్రజల ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందించే నమ్మకాన్ని కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమని తెలిపారు.

పింఛన్ల పంపిణీ జరిగే ప్రాంతాల్లో గ్రామసభ తరహాలో సమావేశాలు నిర్వహించి.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారని చెప్పారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు. అధికారులు, ప్రజల సమక్షంలో స్థానిక సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతి వారం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకోవడం.. ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం



మరింత చేరువైందని చెప్పారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు.

నియోజకవర్గంలో కొత్తగా సుమారు 6 వేలకుపైగా పింఛన్ల కోసం దరఖాస్తులు వచ్చాయని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ సమస్యకు పరిష్కారం చూపుతూ ఆళ్లగడ్డ పట్టణంలో 376 కొత్త ఇళ్లు మంజూరు చేయించామని చెప్పారు.

అలాగే రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు, లైటింగ్, పార్కులు, మున్సిపల్ భవన అభివృద్ధి కోసం 21 కోట్ల రూపాయల నిధులు వచ్చాయని.. ఈ నిధులతో ఆళ్లగడ్డ పట్టణ రూపురేఖలను మార్చేలా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.పడకండ్ల ప్రాంతంలో చాలాకాలంగా పేరుకుపోయిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని చెప్పారు. కాశీంద్రక్షేత్రంలో అయ్యప్ప స్వాములు నిర్మిస్తున్న ఆలయానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇక టిడ్కో ఇళ్ల విషయంలోనూ ఎమ్మెల్యే అఖిలప్రియ స్పందించారు.

గతంలో అధికారంలో ఉన్న సమయంలో టిడ్కో సమస్యలను పట్టించుకోని వారు.. ఇప్పుడు రాజకీయాల కోసం అక్కడ పర్యటించడం సరికాదని వైసీపీ నాయకుడు గంగుల నానిపై విమర్శలు చేశారు.

తాము ఇప్పటికే టిడ్కోలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నామని.. టిడ్కో ఎండీతో కలిసి సుమారు 70 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు.

తాము రాజకీయాల కోసం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.గతంలో వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలపై మాట్లాడిన విధానాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే.. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో బలంగా పోటీ చేస్తుందని తెలిపారు.ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు.

సి ఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్



సంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకాకు చెందిన 43 మంది బాధితుల కుటుంబాల వైద్యం మరియు ఇతర అత్యవసర అవసరాల నిమిత్తం.. సీఎం సహాయక నిధి కింద మంజూరైన రూ. 20,84,043 విలువైన చెక్కులను ఈరోజు బాధితులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేయడం జరిగింది. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకి సాగుతున్న మా ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి ఆళ్లగడ్డ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజల సంక్షేమం కోసం మన కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది.అని ఎమ్మెల్యే తెలిపారు.

వివాహాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి





ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్ ఆళ్ళగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామ వాస్తవ్యులు బందర్ల శంకరయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి. అనంతరం చాగలమర్రి మండలం కలుగొట్ల పల్లె గ్రామ వాస్తవ్యులు ఈదుల బ్రహ్మానందరెడ్డి పిల్లల కేశకశీడన కార్యక్రమానికి హాజరై చిన్నారులను దీవించారు అనంతరం టిడ్కో గృహాలను సందర్శించి కాలనీ వాసుల కష్టాలను తెలుకున్నారు.

ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన

సిరువెళ్ల సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి

ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్



సిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ రెడ్డి ఈరోజు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సిరివెళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తూ పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలని కోరారు.

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు.

లింగాల జడ్పీ హైస్కూల్ లో శక్తి యాప్ పై, భద్రత నియమాలపై అవగాహన కల్పించిన ఏఎస్ఐ షేక్.నూర్ అహమ్మద్









పాములపాడు అక్టోబర్-1 రిపబ్లిక్ న్యూస్:- సంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్.రామాంజి నాయక్ ఉత్తర్వుల మేరకు మరియు రూరల్ సీఐ ఎం.సురేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో శక్తి టీం సిబ్బంది పాములపాడు ఏఎస్ఐ షేక్.నూర్ అహమ్మద్, ఆత్మకూరు ఉమెన్ హోమ్ గార్డ్ సుప్రియ ల మరియు పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ మాదన్న ల ఆధ్వర్యంలో సుమారు 240 మంది పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు శక్తి యాప్ గురించి, అత్యవసర పరిస్థితిలో పోలీసుల రక్షణ పొందడానికి చేయవలసిన ఫోన్ నెంబర్ల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఎస్ఐ షేక్.నూర్ అహమ్మద్ మాట్లాడుతూ శక్తీ యాప్ అవేర్నెస్ " ప్రోగ్రాము లో భాగంగా మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి, బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు ఫోన్ చేయవలెనని తెలిపారు. 18 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని తెలుపుతూ, ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్, ఏపీకే ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ పేరెంట్స్ సెల్ ఫోన్ వాట్సప్ లకు ఎవరైనా లింక్ మెసేజ్లు పంపితే వాటిని ఓపెన్ చేయొద్దని తెలుపుతూ వాటి ద్వారా వారికీ జరిగే ఆర్థిక నష్టాలను గురించి కూడా తెలిపి, వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. మీరు, మీ ఇండ్లకు పోయిన తర్వాత మీ పేరెంట్స్ యొక్క ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లలలో శక్తీ యాప్ డౌన్ లోడ్ చేసుకొని, అత్యవసర సమయాలలో శక్తీ యాప్ ను ఎలా వాడాలి, దానీ ఉపయోగాల గురించి తెలపడం జరిగింది. అంతే కాకుండా మీరు మంచి క్రమశిక్షణతో మెలుగుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ ఆడపిల్లలను" ఈవిటీజింగ్ " పేరుతో ఎవరైనా ఆకతాయిలు అల్లరి పట్టించడం లాంటివి చేస్తే, ఏ మాత్రం అధైర్య పడకుండా మీకు రక్షణగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తీ యాప్ ను ఉపయోగించి 112 కు గానీ, 1098 కి గానీ ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. అదేవిధంగా 18 సంవత్సరాలలోపు, వయస్సు ఉన్న మైనర్(బాల, బాలికలు) విద్యార్థులు ఎవరు కూడా మోటార్ సైకిల్ (బైక్)ను నడపకూడదని తెలియపరిచినాము. చదువు మీద ధ్యాస పెట్టి బాగా కష్టపడి చదివి మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, చదువు ఒక్కటే మిమ్మల్ని సమాజంలో గౌరవాన్ని, మర్యాదను, హుందాతనాన్ని తీసుకొచ్చి మీ తలరాతలను మార్చేది చదువు ఒక్కటే అని తెలుపుతూ అదేవిధంగా మీ ఇంట్లోని, మీ పేరెంట్స్ మోటార్ సైకిళ్లను నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు రక్షణగా " హెల్మెట్ " పెట్టుకొని ప్రయాణం చేయాలని హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఎవ్వరూ కూడా మీ ఇంట్లోని వారు నాన్న, అన్నా, తమ్ముడు బాబాయి, మేనమామ లు లేక మీ కాలనీవాసులకు ఎవ్వరైనా సరే మధ్యం త్రాగి వాహనాలను నడపవద్దని అందరికీ ఈ సమాచారం తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా త్రాగి వాహనాలు నడిపితే కోర్టు వారు 10 వేల రూపాయలు (ఫైన్) జరిమానా లేదా జైలు శిక్షను విధిస్తారని తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు షేక్.హుస్సేన్, తదితర ఉపాధ్యాయులు, సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

శిరివెళ్ల నూతన సీఐగా ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత:సీ ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి





ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్ శిరివెళ్ల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలోఆయనపత్తికొండలో సీఐగా, మహానంది కర్నూలు ప్రాంతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన అనుభవంతో శిరివెళ్ల సీఐగా బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసు సిబ్బందితో సమావేశమై శిరివెళ్ల సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు,నేరాల నియంత్రణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని,సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, మహిళలు మరియు బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు,పోలీసుల మధ్య సమన్వయంతో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.అనంతరం సీఐని పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీబాగ్ స్ఫూర్తిని అమలు చేయండి.. రాయలసీమకు న్యాయం చేయండి!

నంద్యాలలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఘన నివాళి

రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ఆరు కీలక డిమాండ్లు

నంద్యాల అక్టోబర్ 1(రిపబ్లిక్ న్యూస్) :
రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల సంజీవనగర్ గేట్ సమీపంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు అమర త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమకు పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ, సాగునీటి రంగాల్లో సమన్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

త్యాగం సీమది.. న్యాయం ఎప్పుడు?
రాయలసీమ ప్రజల భాగస్వామ్యం, శ్రీ పొట్టి శ్రీరాములు అమర త్యాగం ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. అనంతరం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా రాయలసీమకు లభించిన రాజధాని హక్కుతో పాటు, కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు వంటి ప్రాంతీయ ప్రయోజనాలు, హామీలు విస్మరణకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి ఎకరాకు నీరు హామీలకే పరిమితమా?
2014 రాష్ట్ర విభజన అనంతరం తెలుగు గంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమకు సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ, వాటి పూర్తికి తగిన ప్రాధాన్యం, నిధులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.
"ప్రతి ఎకరాకు నీరు" అనే హామీలు ప్రచారానికే పరిమితం కాకుండా, అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

'సీడ్ హబ్' ప్రకటనలకు క్షేత్రస్థాయిలో విరుద్ధ పరిస్థితులు
నంద్యాలను 'సీడ్ హబ్'గా అభివృద్ధి చేస్తామని చేస్తున్న ప్రకటనలకు నెలకొన్న పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయని దశరథరామిరెడ్డి అన్నారు.
ఆర్ ఏ ఆర్ ఎస్ భూముల్లో వైద్య కళాశాల కోసం సుమారు 50 ఎకరాలు కేటాయించడంతో పాటు, తాత్కాలిక కలెక్టరేట్ కోసం పరిశోధనా భవనాలను వినియోగించడం వల్ల వ్యవసాయ పరిశోధనలకు, రైతు సేవలకు నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.
RARS భూములు, పరిశోధనా మౌలిక వసతులను పరిరక్షించి, తాత్కాలిక కలెక్టరేట్‌ను అక్కడి నుంచి



తక్షణమే తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
12 ఏళ్లుగా 'హార్టికల్చర్ హబ్' ప్రకటనలే.. ఇప్పుడు 'గ్లోబల్ హబ్' ప్రచారమా?
రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని గతంలో చేసిన ప్రకటనలకు అనుగుణంగా కోల్డ్ చైన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ వంటి మౌలిక వసతులు ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదని దశరథరామిరెడ్డి అన్నారు.
అరటి, మామిడి, చీని తదితర ఉద్యాన రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపకుండా ఇప్పుడు 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' అంటూ ప్రచారం చేయడం కాకుండా, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని కోరారు.
"ప్రచారం కాదు.. కార్యాచరణ కావాలి. ప్రకటనలు కాదు.. రైతులకు ఫలితాలు కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆరు ప్రధాన డిమాండ్లు
1.అక్టోబర్ 1ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలి.
శ్రీబాగ్ స్ఫూర్తికి అనుగుణంగా పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ, సాగునీటి అభివృద్ధిలో సమ ప్రాధాన్యం ఇవ్వాలి.
2.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి మూడేళ్లలో రూ.60,000 కోట్లు కేటాయించాలి.
పెండింగ్ ప్రాజెక్టులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలి.
3.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి.
శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తికి అనుగుణంగా న్యాయ, పాలనా వికేంద్రీకరణ చేపట్టాలి.
4.చెరువులు, కుంటలు, కాలువలు, పెన్నా పునరుజ్జీవనానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి.
వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, స్థానిక జల వనరుల పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి.
5.రాయలసీమ సమగ్ర అభివృద్ధిపై తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.
సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు, పాలనఅభివృద్ధి వికేంద్రీకరణ, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్, వ్యవసాయం, ఉద్యానవనం తదితర అంశాలపై చర్చించాలి.
6.రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా అభివృద్ధి చేయాలి.
హార్టికల్చర్ సెక్రటేరియట్, డైరెక్టరేట్, జాతీయ స్థాయి వ్యవసాయ/ఉద్యాన విశ్వవిద్యాలయం, పరిశోధనా సంస్థలు, కోల్డ్ చైన్, ప్రాసెసింగ్, లాజిస్టిక్స్, మార్కెటింగ్ మౌలిక వసతులను రాయలసీమలో ఏర్పాటు చేయాలి.

చారిత్రక త్యాగానికి న్యాయం చేయాలి
చారిత్రక త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వాటి స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమకు న్యాయం చేయాలని దశరథరామిరెడ్డి కోరారు. పై డిమాండ్లను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసి రాయలసీమ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రరెడ్డి, యర్రం శంకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నిమ్మకాయల సుధాకర్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షణ్ముఖరావు, పట్నం రాముడు, జానోజాగో మహబూబ్ భాష, న్యాయవాది అసదుల్లా, రాఘవేంద్ర గౌడ్, రామకృష్ణారెడ్డి, కిషోర్, జాషువా, నాగేశ్వరరావు, ప్రకాష్‌రావు, రాజన్, మోహన్‌బాబు, థామస్, జీవన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలుమచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సమయం మార్చాలి

కర్నూలు నుంచి విజయవాడకు నేరుగా ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)
కర్నూలు నుంచి మచిలీపట్నం వరకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలు సమయాన్ని మార్చడంతో పాటు ప్రతిరోజూ నడిపించాలని, కాచిగూడగుంటూరు ప్యాసింజర్ రైలును విజయవాడ వరకు పొడిగించాలని సీపీఐ ప్రతినిధి బృందం కోరింది. ఈ మేరకు కర్నూలు రైల్వే స్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించింది.
కరోనా సమయంలో రద్దయిన కర్నూలు, హుబ్లీ, యశ్వంత్‌పూర్ ప్రాంతాల నుంచి నడిచే ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని సీపీఐ, ప్రజాసంఘాలు చేపట్టిన ఆందోళనల ఫలితంగా రైల్వే శాఖ మచిలీపట్నంవిజయవాడడోన్ మీదుగా కర్నూలు వరకు ఎక్స్‌ప్రెస్ రైలును పునరుద్ధరించేందుకు నిర్ణయం తీసుకోవడాన్ని సీపీఐ నేతలు స్వాగతించారు.
అయితే ప్రస్తుతం ప్రకటించిన సమయాలు కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలకు అనుకూలంగా లేవని వారు పేర్కొన్నారు. మచిలీపట్నం నుంచి సాయంత్రం 4.55 గంటలకు బయలుదేరి కర్నూలుకు ఉదయం 5.45 గంటలకు చేరుకుని, తిరిగి కర్నూలు నుంచి ఉదయం 9.30 గంటలకు బయలుదేరి రాత్రి 9.35 గంటలకు మచిలీపట్నం చేరుకునే విధంగా రైలు నడపడం వల్ల ప్రజలకు పెద్దగా ప్రయోజనం ఉండదని తెలిపారు.
గతంలో కరోనా ముందు ఉన్న విధంగా కర్నూలు నుంచి



రాత్రి 8.30 గంటలకు రైలు బయలుదేరి ఉదయానికి మచిలీపట్నం చేరుకునేలా సమయాలను మార్చాలని కోరారు. పగటిపూట ఇప్పటికే కాచిగూడగుంటూరు, డోన్‌గుంటూరు, మార్కాపురంగుంతకల్, నంద్యాలకర్నూలు తదితర ప్యాసింజర్ రైళ్లు అందుబాటులో ఉన్నందున మచిలీపట్నంకర్నూలు ఎక్స్‌ప్రెస్‌ను కూడా పగటిపూట నడపడం ప్రయాణికులకు అంతగా ఉపయోగకరం కాదని పేర్కొన్నారు.
రాష్ట్ర విభజన అనంతరం 12 సంవత్సరాలు గడిచినా, గతంలో మూడు సంవత్సరాల పాటు పూర్వ రాజధానిగా ఉన్న కర్నూలు నుంచి ప్రస్తుత రాజధాని విజయవాడకు నేరుగా ఎక్స్‌ప్రెస్ రైలు లేకపోవడం విచారకరమని సీపీఐ నేతలు అన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వివిధ వర్గాల ప్రజలు నిత్యం విజయవాడకు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో నేరుగా రైలు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
కర్నూలు, డోన్, నంద్యాల ప్రాంతాల నుంచి విజయవాడకు వెళ్లే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మచిలీపట్నంకర్నూలు ఎక్స్‌ప్రెస్ రైలు సమయాన్ని మార్చడంతో పాటు ప్రతిరోజూ నడపాలని కోరారు. అలాగే కాచిగూడ గుంటూరు వరకు నడిచే ప్యాసింజర్ రైలును విజయవాడ వరకు పొడిగించాలని రైల్వే శాఖకు విజ్ఞప్తి చేశారు.

రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం
సీపీఐ ప్రతినిధి బృందం అందించిన వినతిపత్రంలోని అంశాలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రైల్వే శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్టేషన్ మేనేజర్ హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. మునెప్ప, కర్నూలు నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి మహేష్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి. శ్రావణి రెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు యు. భద్రకుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంగస్వామి, ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే సదస్సును జయప్రదం చేయండి

బండి ఆత్మకూరు, అక్టోబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):-



హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 6న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఎం ఎస్ పి సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం బండి ఆత్మకూరులో మాదిగ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం నుండి ఇద్దరు మాదిగ విద్యార్థులను మండల కేంద్రం నుండి భారీగా జనాన్ని తరలించడానికి ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో గ్రామాలలో ముందస్తు సన్నాహక సభలు ఏర్పాటు చేసి భారీ జన సమీకరణతో హైదరాబాద్ తరలి వెళ్లాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై లక్షలాదిమంది విద్యార్థులతో ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా సభ నిర్వహించనున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పాలుట్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దశరథుడు, వెంకటస్వామి, కొత్తూరు, చిన్న రాముడు, నాగేశ్వరావు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

దళిత సమస్యలపై 6న విజయవాడలో మహాధర్నా

మహాధర్నాను జయప్రదం చేయాలి

: కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఆనంద్‌బాబు

మంత్రాలయం, అక్టోబర్ 1 ప్రజా రిపబ్లిక్ న్యూస్):



అనగారిన వర్గాల హక్కుల సాధన, దళితుల సామాజిక సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 6న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మంత్రాలయం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో నిర్వహించిన కేవీపీఎస్ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మండల అధ్యక్షుడు మారెప్プ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం.డి. ఆనంద్‌బాబుతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు హెచ్. జయరాజు, మండల కార్యదర్శి జి. అంజి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితవాడల్లో అడుగడుగునా సామాజిక సమస్యలు, అంటరానితనం వంటి వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని విమర్శించారు. గ్రామస్థాయి సచివాలయాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాలు నిర్వహించినా ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం విజయవాడలో అక్టోబర్ 6న నిర్వహించే మహాధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అక్టోబర్ 2న కేవీపీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ప్రాంతాల్లో జెండాలు ఎగురవేయడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రాలయం మండలం చెట్నహళ్లి గ్రామంలో దళితులతో సమావేశమైన కేవీపీఎస్ నాయకులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సురేష్, వీరేష్, దావీదు, రాజు, దానెల్, రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ధీరజ్ ఎంపిక...

అండర్14 విభాగంలో 3032 కిలోల కేటగిరీలో సత్తా.. - పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల అభినందనలు

రేణిగుంట అక్టోబర్ :1(రిపబ్లిక్ న్యూస్)
శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ధీరజ్ బాక్సింగ్ క్రీడలో తన ప్రతిభను చాటుకుంటూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాక్సింగ్ ఎంపిక పోటీల్లో అండర్14 బాలుర విభాగంలో 3032 కిలోల బరువు కేటగిరీలో ధీరజ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.చిన్న వయసులోనే బాక్సింగ్ క్రీడపై ఆసక్తి పెంచుకున్న ధీరజ్, నిరంతర సాధనతో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఎంపిక పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పోటీపడి తన క్రీడా ప్రతిభను నిరూపించుకున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ద్వారా పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడు.ధీరజ్ సాధించిన ఈ విజయంపై శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ధీరజ్‌ను అభినందిస్తూ రాష్ట్రస్థాయి



పోటీల్లోనూ ఇదే ఉత్సాహం, పట్టుదలతో పాల్గొని మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఎంతో కీలకమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ధీరజ్ సాధించిన విజయం పాఠశాలలోని ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు."చిన్న అడుగులు... పెద్ద కలలు" అనే స్ఫూర్తితో ధీరజ్ తన క్రీడా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నాడు. నిరంతర శ్రమ, క్రమశిక్షణ, సాధనతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ధీరజ్ ఎంపిక కావడంతో తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అతనికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ అద్భుత ప్రతిభ కనబరిచి పతకంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి

పీ.ఆర్.టి.యూ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు -ఓర్వకల్ మండలం విద్యాశాఖ అధికారి ఓంకార్ యాదవ్

ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
ఓర్వకల్ మండలంలోని నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉత్తరాంధ్ర పీ.ఆర్.టి.యూ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెక్కల మద్దులేటి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లినట్లు తెలిపారు. పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. మహిళా ఉద్యోగులకు మూడో బిడ్డ విషయంలోనూ శిశు సంరక్షణ సెలవు కల్పించేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తామని



తెలిపారు.అలాగే ఉపాధ్యాయులపై యాప్‌ల ద్వారా పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించి, బోధనకు ఎక్కువ సమయం కేటాయించేలా కృషి చేస్తామని అన్నారు. మధ్యంతర భృతి, వేతన సవరణ సంఘం కమిటీ నివేదికను త్వరగా అందించేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల



విద్యాశాఖాధికారి ఓంకార్ యాదవ్, పీ.ఆర్.టి.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైష్ణవ కరుణానిధి మూర్తి, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గౌసియా బాను, మండల పీ.ఆర్.టి.యూ ఉపాధ్యాయ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్ .జి.ఎఫ్ రగ్బీ పోటీలకు శకునాల విద్యార్థులు



ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14, 17 రగ్బీ పోటీలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మణిధర్, సౌజన్య, అంజలి ఎంపికైనట్లు కర్నూలు జిల్లాఓర్వకల్ మండలంలోని శకునాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కమతం సునీత తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడాకారుల అభినందన కార్యక్రమశీ లో ఆమె క్రీడాకారులను అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆమె సూచించారు.
కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ భాష,నరసింహ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న కర్నూల్ లో జరిగిన జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో కాకినాడ అలా జరిగే రాష్ట్రస్థాయి హెచ్ఎఫ్ అండర్ 14 17 రగ్బీ ఛాంపియన్షిప్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో పాల్గొన్న ప్రశంసా పత్రాలతో భవిష్యత్తులో వచ్చే ఉన్నత విద్య, ఉపాధి ఉద్యోగ అవకాశాలకు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

రాయికల్ లో గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు మూసివేయాలని ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్




రాయికల్ అక్టోబర్,01(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పరిధిలో అక్టోబర్ 02 న మాంసం దుకాణాలు మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ఆదేశించారు, శుక్రవారం జంతువుల వద్ద మాంసం విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు, నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు, మాంసం వ్యాపారులు మున్సిపల్ ఆదేశాలను పాటించి సహకరించాలని కమిషనర్ కోరారు.

మైతాపూర్ అంగన్వాడి సెంటర్ -1,లో పోషణ మాసం కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్



రాయికల్ మండలం అక్టోబర్,01(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ అంగన్వాడీ సెంటర్ -1 టీచర్ బంతి ఆధ్వర్యంలో నిర్వహించిన "పోషణ మాసం" కార్యక్రమంలో భాగంగా ఈరోజు చిన్నారులకు అక్షరాభ్యాసం తో పాటు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి తలారి నాగమణిరాజేష్, ఐసీడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, వార్డ్ సభ్యులు నేమిల్ల లత స్వామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, అంగన్వాడీ టీచర్ లు పద్మలత,శాంత,మమత ఆశ వర్కర్స్ శంకరమ్మ,గంగనర్సు,తులసి మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

మైతాపూర్ దుర్గమ్మ దేవాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు సర్పంచ్ తలారి నాగమణి రాజేష్



రాయికల్ మండలం అక్టోబర్,01(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ అభ్యర్థన మేరకు గ్రామ పంచాయతీ మరియు స్వచ్ భారత్ మిషన్ నిధుల నుండి మైతాపూర్ దుర్గమ్మ దేవాలయం వద్ద నూతన మరుగుదొడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు కావడం జరిగింది.. దీనికి సహకరించిన గ ఎమ్మెల్యే కి, ఎంపీడీఓ చిరంజీవి కి మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ప్రజలు కృతజ్ఞతలుతెలిపారు

రాయికల్ పట్టణంలో టీ స్టాల్ హోటల్లలో గృహ వినియోగా గ్యాసును వాడుతున్నారని ప్రజల ఆరోపణ!!



రాయికల్ మండలం అక్టోబర్,01(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కొన్ని టీ స్టాల్, హోటళ్లల్లో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు , కమర్షియల్ సిలిండర్ లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారని అనుమానాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది, గ్యాస్ సిలిండర్ల వినియోగంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమాచార హక్కు చట్టం పేరుతో నయా దందా...

డబ్బులు ఇస్తే సై, లేదంటే ఫిర్యాదు-?

-సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా చేసుకుని, ఎస్సీ ఎస్టీ కేసుల పేరుతో అక్రమాలకు పాల్పడుతూ ఓ వ్యక్తి రాయికల్ మండలలో యదేచ్ఛగా తిరుగుతున్న పట్టించుకొని అధికారులు ప్రజల ఆరోపణ

రాయికల్ మండలం అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
ప్రభుత్వం అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించి వారికి ఎన్నో ఉపాధి హామీ పథకాలు ఇస్తున్న పనిచేయక ఎదుటివారిని మోసం చేస్తూ ప్రభుత్వానికి తప్పుడు సంకేతాలు ఇస్తున్నాడు సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా చేసుకొని, ఎస్సీ ఎస్టీ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ ఓ వ్యక్తి రాయికల్ మండలంలో నయా దందాకు తెరలేపాడు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని వేదికగా చేసుకొని ఇష్టారాజ్యంగా ఫిర్యాదులు చేయడం, ఆపై సదరు వ్యక్తులను భయభ్రాంతులకు గురిచేసి అక్రమ వసూళ్లకు పాల్పడటం ఇతని నైజంగా మారింది, రాయికల్ మండలంలోని ధనవంతులు, సామాన్యులను టార్గెట్ చేస్తూ " డబ్బులు ఇస్తే సై.. లేదంటే ఫిర్యాదు " అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు,

జైలుకు వెళ్లిన మారని తీరు..

గతంలో సదరు వ్యక్తి ఇదే తరహాలో కలెక్టరేట్లో అడ్డగోలు ఫిర్యాదులు చేస్తూ, కొందరు డబ్బులు ఇవ్వకపోవడంతో వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడు. ఈ కార్యక్రమంలోనే సుపారి వసుళ్ళ కేసులో పోలీసులకు దొరికి జైలుకు కూడా వెళ్ళాడు. జైలు నుంచి వచ్చిన తరువాత అప్పటి పోలీస్ ఉన్నతాధికారుల కట్టిన నిఘాతో కొంతకాలం అణిగిమనిగి ఉన్నప్పటికీ, ఇటీవల సదరు



అధికారులు బదిలీ కావడంతో మళ్లీ పాత దందాను మొదలుపెట్టాడు. పట్టణంలోని గాంధీ చౌక్ ను అడ్డాగా మార్చుకొని.. కోర్టు వివాదాల్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసుల్లో జోక్యం చేసుకుంటూ, బహిరంగంగానే బూతులు తిడుతూ రాజ్యాంగ చట్టంలోని రసగులను అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదిస్తున్నాడని ప్రజలు చర్చించుకుంటున్నారు, ఎవరైనా ఎదురు తిరిగితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతానని బెదిరించడం ఇతని నిత్యాకృతంగా మారింది.

గ్రామ ప్రజల తిరుగుబాటు.. మున్సిపాలిటీలో పాగా :

ఈ వ్యక్తి వేధింపులు భరించలేక అతని సొంత గ్రామంలోని సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామస్తులంతా ఏకమై సదరు వ్యక్తిని గట్టిగా మందలించారు. గ్రామానికి చెందిన పలువురిపై పెట్టిన తప్పుడు ఎస్సీ ఎస్టీ కేసులను సైతం వెనక్కి తీసుకోక తప్పలేదు. కమ్యూనిటీ సొంత ఊరిలో పప్పులు ఉడకకపోవడంతో, పక్కనే ఉన్న మున్సిపాలిటీ పరిధిలోకి తన అడ్డాను మార్చాడు. అక్కడ సామాన్య, మధ్యతరగతి ప్రజలు తమ స్తోమతకు తగినట్లుగా నిర్మించుకుంటున్న గృహ నిర్మాణ పనుల వద్దకు వెళ్లి అడ్డంకులు సృష్టిస్తున్నాడు. అడిగినంత ఇచ్చుకోకపోతే వెంటనే మున్సిపల్, మండల పరిషత్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తప్పుడు ఫిర్యాదులు చేస్తూ నిర్మాణదారులను మానసిక శోభకు గురి చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.


భూమి పట్ట చేస్తానని రూపాయలు 60 వేల వసూలు..
తిరగబడితే కేసుల బెదిరింపు:

ఇటిక్యాల గ్రామానికి చెందిన ఓ అమాయక రైతు వద్ద మూడేళ్ల క్రితం" భూమి పట్టా మార్పిడి చేయిస్తా " అని నమ్మబలికి రూ. 60 వేలు వసూలు చేశాడు. ఎంతకాలమైనా పట్ట కాకపోవడంతో సదరు రైతు తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీశాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఆ కేటుగాడు... " మళ్లీ డబ్బులు అడిగితే నీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపిస్తా" అని బెదిరింపులకు దిగాడు. భయపడి పోయిన సదరు రైతు అతని కాళ్లు వేలు పడి, కేసు పెట్టకుండా ఉండటం కోసం మరో రూపాయలు 15000 వేలు తెచ్చుకోవాల్సి వచ్చిందని తన బంధువుల వద్ద కన్నీరు పెట్టుకున్నాడు. చట్టంలోని రసగులను అడ్డం పెట్టుకొని సామాన్యులను పీడిస్తున్న ఈ సుపారి బ్లాక్ మెయిలర్ పై ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు.

హత్నూర సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌పై ప్రభుత్వ దృష్టి ఎప్పుడు?

"ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో పిల్లలకు కనీస మౌలిక వసతులు సరిగా లేకపోతే... తల్లిదండ్రులు ఇంకెవరిని ఆశ్రయించాలి?"

బాత్రూంలు, మరియుపారిశుద్ధ్య సమస్యలపై తల్లిదండ్రుల ఆందోళన -కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం ఏమిటి??



చీకటి గదిల మారిన స్టూడెంట్ బెడ్ రూమ్



దుర్వాసనతో కూడినటువంటి బాత్రూలు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ (రిపబ్లిక్ న్యూస్)
సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్న బాత్రూంలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై గతంలో కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయా? అనే ప్రశ్న తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది.గతంలో ఈ అంశంపై టీవీ9లో కూడా కథనం ప్రసారమైన నేపథ్యంలో, తల్లిదండ్రులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ ప్రస్తుతం హాస్టల్‌లో పరిస్థితులను అధికారులు స్వయంగా పరిశీలించారా? విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా? బాత్రూంలు వినియోగానికి అనుకూలంగా ఉన్నాయా? పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించడం బాధ్యత కాదా? సమస్యలు అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత కూడా పరిష్కారం కాకపోతే, వాటిని పరిశీలించేది ఎవరు?
ఇది నా వ్యక్తిగత సమస్య కాదు. నా కుమారుడి కోసం మాత్రమే కాదు హాస్టల్‌లో చదువుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతి విద్యార్థి కోసం ఈ ప్రశ్న.ప్రభుత్వం సంబంధిత అధికారులు హత్నూర సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను ప్రత్యక్షంగా సందర్శించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నా : పట్లోళ్ల శ్రీనివాస్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
జోగిపేట: మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అందోలు జోగిపేట మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ తెలిపారు. 16వ వార్డు ముత్యాలమ్మ గుడి వీధిలో ఎన్నికలకు ముందు తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసిన బోర్ కనెక్షన్లను గురువారం ఇంటింటికీ ఏర్పాటు చేయించారు. దీంతో స్థానికులకు నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ప్రజల అవసరాలను గుర్తించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. 16వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.



నేడు మాంస విక్రయాలు బంద్.

మున్సిపల్ కమిషనర్ కిషోర్



ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ పట్టణంలో నేడు మహాత్మా గాంధీజయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలో మాంస విక్రయాలు బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిశోర్ గురువారం తెలిపారు. శాంతి అహింసలను గౌరవిస్తూ స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు మాంస దుకాణాలకు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేశారు. ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ఇందుకు అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.

ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు రూ.57 వేల ఆర్థిక సాయం

- జగిత్యాల జర్నలిస్టులు



రాయికల్ మండలం అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
జర్నలిస్టు కష్టాల్లో ఉంటే తామున్నామంటూ జగిత్యాల ప్రెస్ క్లబ్ టి యు డబ్లు జే (ఐ జె యు) అండగా నిలిచింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
చికిత్స పొందుతున్న నాగరాజుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేసిన రూ.57,100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు.. మెరుగైన వైద్యం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవడం, మనందరి బాధ్యతని అందులో భాగంగానే నాగరాజుకు ఆర్థిక సాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం జగిత్యాల ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.
ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ
తోటి జర్నలిస్టు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జర్నలిస్టు లు అందరూ ఒక్కటిగా స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ కందుకూరు శశిధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యుడు ఎల్ల క్రాంతికుమార్ మహేష్ లు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పేదల సేవలో 2.0 ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు

గ్రామస్థాయిలో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యం

నంద్యాల ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంతో పాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో భాగంగా చేపట్టిన 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ విస్తరణతో నంద్యాల ప్రాంతం క్రమంగా అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. కేసీ కెనాల్, గాలేరు-నగరి సుజల స్రవంతి వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత పెరగడంతో వ్యవసాయ రంగం బలోపేతమై, ప్రజల ఆర్థిక పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. నంద్యాల పట్టణ విస్తరణకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన నివాస వసతి కల్పించేందుకు 'హౌసింగ్ ఫర్ ఆల్' కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అందించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కుటుంబాల భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని పరిష్కరించే దిశగా పాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ సరిహద్దులు, రీ-సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల సమక్షంలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని చెప్పారు.

మార్గదర్శి బంగారు కుటుంబాలతో పేద కుటుంబాలకు అండ - జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామసభల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల అవసరాలను గుర్తించి మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. రానున్న 15 నెలల్లో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాల జీవన ప్రమాణాలు, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు 'మార్గదర్శి బంగారు కుటుంబం' కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 50 వేల కుటుంబాలను 5 వేల మంది దాతలు దత్తత తీసుకుని ఆర్థిక సహాయంతో పాటు బ్యాంకు రుణాలు, ఉపాధి, విద్యా సహకారం, మార్గదర్శకత్వం అందిస్తున్నారని తెలిపారు.

విద్య, రైతు సంక్షేమం, యువత ఉపాధికి ప్రాధాన్యత

'తల్లికి వందనం' ద్వారా పాఠశాలకు వెళ్లే పిల్లలకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేల సహాయం అందుతోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తూ, ఒక్కో మేళాలో కనీసం 1,500 మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆటో వాహనదారులకు ఇన్సూరెన్స్, మరమ్మతుల కోసం రూ.10 వేల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

రీ-సర్వే పూర్తి చేసి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

పోలూరు గ్రామంలో భూ రీ-సర్వే పూర్తయిందని, భూముల విస్తీర్ణం, సరిహద్దులను నిర్ధారించి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రీ-సర్వే సమస్యలను తహసీల్దార్, సర్వేయర్ల ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో డిసెంబర్ నాటికి రీ-సర్వే, మార్చి నాటికి 100 శాతం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయడం లక్ష్యమన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాల కల్పన

గ్రామాల వారీగా ప్రభుత్వ భూములను గుర్తించి, లభ్యత మేరకు లేఅవుట్లు రూపొందించి అర్హులకు ఇళ్ల పట్టాలు అందించే ప్రక్రియను 10 నుంచి 15 రోజుల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. 'హౌసింగ్ ఫర్ ఆల్'కు పోలూరు నుంచి 26 దరఖాస్తులు అందాయని, అర్హులు స్వర్ణ గ్రామ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోలూరు పాఠశాల అభివృద్ధికి చర్యలు

ముందా తుఫాన్‌తో దెబ్బతిన్న పోలూరు పాఠశాల ఆవరణను రూ.5 లక్షలతో లెవలింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఆటస్థలాన్ని సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాల దెబ్బతిన్న కాంపౌండ్ వాల్‌ను సుమారు రూ.10 లక్షలతో పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం, శ్మశాన వాటికల నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. 'మన గ్రామం - మన బాధ్యత' భావనతో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ సకాలంలో అందేలా చర్యలు

పోలూరు గ్రామంలో పింఛన్ పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
సామాజిక భద్రత, ఆర్థిక చేయూత లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, పింఛన్ అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియడం సంతోషంగా ఉందన్నారు. పింఛన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి నెలా నిర్దిష్ట సమయంలో పింఛన్ల పంపిణీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ అందేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు.

జిల్లాలో 2.09 లక్షల మందికి సుమారు రూ.92 కోట్ల పింఛన్లు - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల జిల్లాలో ప్రతి నెలా 16 రకాల పింఛన్లను సుమారు 2.09 లక్షల మంది లబ్ధిదారులకు రూ.92 కోట్ల మేర పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజ్ కుమారి తెలిపారు. వివిధ కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పూర్తిస్థాయి వైకల్యం, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు తదితర ప్రత్యేక కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పెంచిన మొత్తాలు అందుతున్నాయని వివరించారు. ఒంటరి మహిళా పింఛన్‌కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన వారికి నిబంధనల మేరకు పింఛన్ మంజూరయ్యేలా అధికారులు దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు పింఛన్ పంపిణీతో పాటు వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పింఛన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో సుగుణశ్రీ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అందేలా చర్యలు

పోలూరు అంగన్వాడీ కేంద్రం-1ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరిరక్షణ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1ను జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, ఆటలు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల అభ్యసన సామర్థ్యం, చురుకుదనాన్ని పరిశీలిస్తూ వారితో సరదాగా మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలపై సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు, బరువు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నిర్దిష్ట ప్రమాణాల మేరకు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు బాల్యదశ నుంచే విద్య, పోషణ, ఆరోగ్యం, సృజనాత్మక అభ్యసనకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, పరిసరాల పారిశుధ్యం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సురక్షితంగా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

వృద్ధుల సేవలో యువత భాగస్వామ్యం అభినందనీయం

వృద్ధులపై గౌరవం, ప్రేమ, ఆప్యాయతలను యువత అలవర్చుకోవాలి

సేవా కార్యక్రమాలతో వృద్ధాశ్రమంలో సందడి







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)
మేరా యువ భారత్, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత వృద్ధాశ్రమంలోని వృద్ధులతో ఆప్యాయంగా గడిపి, వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా వృద్ధుల సంక్షేమ అధికారి శ్రీమతి రేస్ ఫాతిమా, జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య, జూనియర్ కళాశాల అధ్యాపకురాలు సంతోషిని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వృద్ధులకు సేవలు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి వృద్ధులను అలరించారు.ఈ సందర్భంగా జిల్లా వృద్ధుల సంక్షేమ అధికారి రేస్ ఫాతిమా మాట్లాడుతూ.. వృద్ధుల పట్ల గౌరవం, ప్రేమ, ఆప్యాయతలను కలిగి ఉండటంతో పాటు వారికి సేవ చేయాలనే భావనను యువత అలవర్చుకోవాలని సూచించారు. వృద్ధుల అనుభవాలు, విలువలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య మాట్లాడుతూ.. వృద్ధుల్లో సంతోషాన్ని నింపేలా యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పెద్దల పట్ల ప్రేమ, గౌరవం, అనురాగాలతో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.అనంతరం యువత ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం, వృద్ధులకు సేవా కార్యక్రమాలు, యోగా కార్యక్రమాలను నిర్వహించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వృద్ధులను ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో శ్రీను, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ ప్రాంతాల్లో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్'పై విస్తృత అవగాహన కల్పించాలి

కళాజాత ప్రచార రథాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)
'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్' కార్యక్రమం లక్ష్యాలు, రైతులకు చేకూరే ప్రయోజనాలు, ఉద్యాన రంగ అభివృద్ధి అవకాశాలపై గ్రామీణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కళాకారులను సూచించారు. జిల్లాలో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కళాజాత నిర్వహించనున్న ప్రచార రథాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నంద్యాల జిల్లాలోని 20 గ్రామాల్లో కళాజాత బృందం పర్యటించి, ప్రజలకు కార్యక్రమ ఉద్దేశాలు, ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు, ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తుందని తెలిపారు. కళాజాత ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కార్యక్రమ సందేశాన్ని చేరవేయాలని కలెక్టర్ కళాకారులకు సూచించారు. ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు తదితర వర్గాలకు ఉద్యాన పంటల ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్, ఎగుమతుల అవకాశాలపై అవగాహన కల్పించేలా ప్రదర్శనలు రూపొందించాలని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన రంగానికి ఉన్న విస్తృత అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన ఏర్పడేలా కళాజాత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి సమన్వయంతో చర్యలు

రోగులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పనపై సమీక్ష



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)



కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన, వైద్య సదుపాయాల మెరుగుదల, రోగులకు అవసరమైన సౌకర్యాల విస్తరణ తదితర అంశాలపై చర్చించారు.ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని సమావేశంలో సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితతో పాటు వైద్య అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, పి.టి. సాయి ప్రదీప్, బైసాని పద్మజ, రామాంజనేయులు, రంగనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com